# బోధ, ఉపదేశములకు తోడ్పడునవి
# డేవిడ్ రోపర్

## దావీదు జీవితం


1. 1 సమూ. 16 ................................ దావీదు యొక్క ఆరంభ జీవితం
2. 1 సమూ. 17 ............................................ దావీదు, గొల్యాతు
3. 1 సమూ. 17–23; 2 సమూ. 1 ....................... దావీదు, యోనాతాను
4. 1 సమూ. 18–23 ................................. పారిపోవువాడుగా దావీదు
5. 1 సమూ. 24–26; 2 సమూ. 1 ............ దావీదు సౌలును విడిచిపెట్టడం
6. 1 సమూ. 27–2 సమూ. 2........ ఫిలిష్తీయలో దావీదు పదహారు మాసాలు
7. 2 సమూ. 2–6; 23;
   1 దినవృ. 11–14 ............................ రాజుగా దావీదు తొలి దినాలు
8. 2 సమూ. 6, 7;
   1 దినవృ. 13; 15–17; 22; 28............ దావీదు, యెహోవా మందసం
9. 2 సమూ. 8–12; 21; 23; 1 దినవృ. 11; 18–20;
   23–27 ...............రాజుగా దావీదు యొక్క లక్ష్య సాఫల్యం లేక జయము
10. 2 సమూ. 11; 12 ............................................ దావీదు, బత్షెబ
11. 2 సమూ. 11–16; 18................. బత్షెబతో పాపము, దావీదు శ్రమలు
12. 2 సమూ. 15–20 ................................ దావీదు, దేవుని క్రమశిక్షణ
13. 2 సమూ. 21–24; 1 రాజులు 1; 2;
    1 దినవృ. 20–29 ................................ దావీదు కడపటి దినములు

# దావీదు వంశ వృక్షము


బోయజు
రూతు
యెష్షయి
దావీదు అన్నలు
ఏలీయాబు
అబీనాదాబు
షమ్మాను
నెతనేలు
రద్దయి
ఓజెము
(ఒకడు లేదు)
దావీదు
దావీదు అక్కలు
సెరూయా
అబీగయీలు
దావీదు మేనల్లులు
అబీషై
యోవాబు
ఆశాయేలు
దావీదు భార్యలు
మీకాలు (సౌలు కుమార్తె)
అహీనోయిము
అబీగయీలు
మయకా
హగ్గీతు
అబీటలు
ఎగ్లా
బత్షెబ (ఉరియా విధవ)
దావీదు కుమారులు
(యింకా 9 మంది యితర కుమారులు
1 దినవృ. 3:6-8లో సూచించబడింది)
అమ్నోను
దానియేలు
అబ్షాలోము (మరియు తామారు)
అదోనీయా
షెఫట్య
ఇత్రెయాము
సొలొమోను (యింకా ముగ్గురు)

## దావీదు కుటుంబము

దావీదు యొక్క తల్లి: లేఖనాల్లో కొన్ని రిఫరెన్సులు దావీదు తల్లిని సూచిస్తాయి గాని, ఆమె పేరు చెప్పబడలేదు. దావీదు జీవితాన్ని గూర్చి చెప్పడానికి అరవైయారు అధ్యాయాలు ఉపయోగించబడ్డాయంటే ఆశ్చర్యంగా ఉంది. ఇది ఆమెను గూర్చిన ఊహలకు దారి తీసింది.

దావీదు పారిపోతున్న కాలంలో, తన తండ్రిని తల్లిని అతడు మోయాబు రాజునకు అప్పగించాడు (1 సమూ. 22:3), తన తాతయైన బోయజువలె యెష్షయి మోయాబీయు రాలను పెండ్లి చేసికొని ఉండవచ్చునని కొందరంటారు.

కీర్తన. 51లో, "నేను పాపములో పుట్టినవాడను పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను" (5 వ.) అంటూ దిగ్భ్రమ కలిగించే ప్రతిపాదనచుట్టు వేరే ఊహలు చుట్టుకున్నాయి. కాల్వినీయులు దీనిని 'పూర్తిగా వారసత్వపు దుర్మార్గత' అనే వారి సిద్ధాంతానికి దీనిని రుజువుగా ఉపయోగించుకుంటారు. కాని, మనం "పాపంలో పుట్టలేదని," ప్రతివాడు తన పాపానికి తానే బాధ్యుడని, ఆదాముతో చేర్చి మన పితరుల పాపాలకు మనం బాధ్యులం కాదని లేఖనాలు తేటగా బోధిస్తున్నాయి (ప్రసంగి 7:29; యెహెజ్కేలు 18:4, 19, 20; జెకర్యా 12:1; మత్తయి 18:3; 19:14; అపొ. 17:29; రోమా 2:6; 1 కొరింథీ. 14:20; 2 కొరింథీ. 5:10; గలతీ. 6:5; మొదలైనవి). తాను పాపంతో పుట్టానని దావీదు సూచించడం లేదు, కాని పాపపు వాతావరణంలో తాను గర్భం ధరింపబడి జన్మించానని చెప్పాడు. ఆ మాటలు పాప ప్రపంచాన్ని సూచించే పద్య రూపంలోని మాటలు – "పాపములోనే నా తల్లి నన్ను గర్భము ధరించెను" అనే దానికి చీకటి భావం ఉండవచ్చు. ఆ కీర్తన వ్యభిచారాన్ని గూర్చిన కీర్తన; తన తల్లి ఆ దోషం చేసినట్టుగా దావీదు చెప్పుతున్నాడా? దావీదు అక్రమ సంతానమని, అక్కరలేని శిశువని, కుటుంబానికి అభ్యంతర కారణమైనవాడని కొందరు నమ్ముతారు.

దావీదు తల్లి విషయమైన మర్మాన్ని మనం ఎన్నడూ తెలుసుకోలేకపోవచ్చు, కాని ఆమె అంటే అతనికి మమకారముందని, ఆమెను గూర్చి శ్రద్ధ తీసికున్నాడని సూచన లున్నాయి (1 సమూ. 22:3; 2 సమూ. 19:37).

దావీదు అక్క చెల్లెండ్రు. దావీదుకు సెరూయా, అబీగయీలు అను యిద్దరు అక్కలున్నారు. వారి పిల్లల పేర్లు 1 దినవృ. 2:16, 17లో యివ్వబడ్డాయి. సెరూయా కుమారులలో ఒకడు యోవాబు. 2 సమూ. 17:25లో అబీగయీలు ప్రస్తావించ బడినప్పుడు, సెరూయా సహోదరిగా గుర్తింపబడింది. ఆమె యెష్షయి కుమార్తె అనబడక "నాహాషు కుమార్తె" అనబడింది. దీనికి పలురకాలైన వివరణలు యివ్వబడ్డాయి (1) "నాహాషు" అనేది యెష్షయికి మరొక పేరు (2) "నాహాషు" అనేది యెష్షయి యొక్క భార్యలలో ఒకతె. (3) యెష్షయి యిద్దరు కుమార్తెలుగల ఒక విధవరాలిని పెండ్లాడాడు, ఆమె గతంలో నాహాషు భార్యగా ఉంది. ఈ పాయింటులో మొండిగా ఉండడానికి సమాచారం చాలినంతగా లేదు.

మిగతా కుటుంబంతో దావీదుకున్న సంబంధం. ఊహలన్నీ కలిపి ఒక చోట నిలిపితే,

దావీదు తల్లులు వేరు తండ్రి ఒక్కడేలా, అంటే – అందరికి గాని లేక కొందరికి గాని మారు సహోదరుడు అన్నట్టు కన్పిస్తాడు. తాను పరాయివాడు అన్నట్టు కన్పించేది యిందుకేనేమోననిపిస్తుంది.

